# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 46 పేజీలు - 6 గురువారం 09 జనవరి 2025


## రిటైర్మెంట్ ఉద్యోగులకు శాపంగా కాంగ్రెస్ : హరీశ్‌రావు

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి8:** హెూంమంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ.. మీ పాలనలో ప్రజల ప్రాణాలు కాపాడిన పోలీసుల జీవితాలకే 'భద్రత' లేకుండా పోవడం సిగ్గు చేటు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. రిటైర్డ్ పోలీసు ఉద్యోగి సాధిక్ అలీ 8 నెలల నుంచి తనకు రావాల్సిన బెనిఫిట్స్ కోసం ఎదురుచూస్తున్నానని, ఇక అతహత్యే శరణ్యం అంటూ ఆవేదన చెందుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలన అన్ని వర్గాలతో పాటు రిటైర్మెంట్ ఉద్యోగులకు కూడా శాపంగా మారిందని హరీశ్‌రావు విమర్శించారు. విశ్రాంత జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడిపే రోజుల్లో వారిని మానసిక క్షోభకు గురి చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. దాదాపు 7,000 మంది ప్రభుత్వ ఉద్యోగులు వారికి హక్కుగా రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ఏడాది కాలంగా ఎదురుచూస్తున్నా, ప్రభుత్వం పట్టించుకోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.

## సిఎం రేవంత్‌తో పుల్లెల గోపీచంద్ భేటీ

● క్రీడాభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ




**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి8:** సిఎం రేవంత్ రెడ్డిని ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ బుధవారం కలిశారు. స్పోర్ట్స్‌పై రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని గోపీచంద్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం శుభ పరిణామని గోపీచంద్ అభిప్రాయపడ్డారు. క్రీడాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని గోపీచంద్ తెలిపారు.

● భుజంభుజం కలిపి అభివృద్ధి కోసం నడుస్తా ● ప్రజల ఆశలు,ఆశయాల సాధనకు మద్దతు ఇస్తా ● రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ● 2047 నాటికి 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం ● విశాఖపట్టణం బహిరంగ సభలో ప్రధాని మోడీ వెల్లడి



# చంద్రబాబు లక్ష్యాలకు అండగా ఉంటా...

**తొలి అక్షరం/విశాఖపట్నం,జనవరి 08:** ముఖ్యమంత్రి చంద్రబాబు పెట్టుకున్న లక్ష్యాలకు తాము ఎప్పుడూ అండగా ఉంటామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాల సాధనకు మద్దతుగా నిలుస్తామని మోదీ హామీ ఇచ్చారు.ఏపీలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా విశాఖ ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. 'ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు. మీ ఆశీర్వాదంతో 60 ఏళ్ల తర్వాత తొలిసారి మేం మూడోసారి అధికారంలోకి వచ్చాం. రాష్ట్రానికి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నాం. 2047 నాటికి 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రాష్ట్రంతో భుజం భుజం కలిపి నడుస్తాం. ఇవాళ తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయని మోడీ అన్నారు ఐటీ, టెక్నాలజీకి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కేంద్రం కానుంది. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేరుస్తాయి. 2030లోగా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి మా లక్ష్యం. దేశంలో 2 గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు వస్తుంటే.. దానిలో ఒకటి విశాఖకు కేటాయించాం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా వివరాలు 2లో




## రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాల వద్ద హెచ్ఎంపీవీపై స్క్రీనింగ్ టెస్టులు

## కెటిఆర్‌కు హైకోర్టులో మరోమారు చుక్కెదురు

● లాయర్‌తో విచారణ కుదరదన్న ధర్మాసనం
● కనుచూపు మేరలో లాయర్ ఉండేలా అనుమతి
● ఎసిబి విచారణకు సహకరించాలని సూచన




**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి8:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురయ్యింది. ఎసిబి విచారణలో లాయర్‌ను అనుమతించేది లేదని స్పష్టం చేసింది. అయితే లాయర్ కనుచూపు మేరలో ఉండేలా మాత్రం హైకోర్టు అనుమతించింది. కేటీఆర్ వేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై బుధవారం మధ్యాహ్నం 4 గంటలకు ధర్మాసనం విచారణ చేపట్టింది. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసు విచారణలో తనతోపాటు న్యాయవాది ఉండాలంటూ కేటీఆర్ కోరడాన్ని కోర్టు ఆక్షేపించింది. కేటీఆర్‌తోపాటు లాయర్ వివరాలు 2లో

# కేసులు అసలు సమస్యే కాదు

● ఫార్ములా కేసులో పైసా అవినీతి లేదు
● న్యాయం కోసం సుప్రీంలో నేను కొట్లాడుతా
● రైతు, ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు కొట్లాడాలి
● బిఆర్ఎస్ డైరీ ఆవిష్కరణలో కెటిఆర్ పిలుపు



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి8:** కేసులు అసలు సమస్యే కాదు. రైతు భరోసా విషయంలో సీఎం ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరంగా చెప్పాలి. ఈ కేసుపై వివరాలు 2లో



## వేడెక్కిన ఢిల్లీ ఎన్నికల ప్రచారం

● 25 లక్షల ఆరోగ్యబీమా ప్రకటించిన కాంగ్రెస్
● శీష్‌మహల్ విమర్శలపై ఆప్, బిజెపిల ఆందోళన

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 08:** దేశ రాజధాని దిల్లీ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన క్రమంలో కాంగ్రెస్ దిల్లీ వాసులకు హామీల వర్షం కురిపిస్తోంది. తాజాగా 'జీవన్ రక్ష యోజన' అనే పథకాన్ని కాంగ్రెస్ ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్యబీమా కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కాంగ్రెస్ సీనియర్ నేత, రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గహ్లోత్ బుధవారం ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. రాజస్థాన్‌లో తాము అధికారంలో వివరాలు 2లో

## ఏడాదిగా రాష్ట్రంలో వినాశకర కాంగ్రెస్ పాలన:బండి సంజయ్




## రూ.2,600 కోట్లతో గ్రామీణ రహదారుల నిర్మాణం

● ప్రతి ఊరు నుంచి మండలం వరకు ఏర్పాటు
● సిఎం ఆదేశాలతో అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి8:** రాష్ట్రంలో రూ.2,600 కోట్లతో గ్రామీణ రహదారుల నిర్మాణం చేపడుతున్నామని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఆవాసం నుంచి గ్రామపంచాయతీ, అక్కడ నుంచి మండలానికి, జిల్లా కేంద్రానికి రహదారులు నిర్మిస్తున్నామని చెప్పారు. సరైన రహదారి సౌకర్యాలు లేక పోవడమే పల్లెల వెనకబాటుకి కారణమని ప్రభుత్వం పెద్ద ఎత్తున రోడ్ల వివరాలు 2లో



## హ్యాట్రిక్ విజయం కోసం ఆప్ కృషి

● ఆప్‌కు మద్దతు పలికిన మమతా బెనర్జీ
● ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపిన కేజ్రీవాల్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి8:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం కోసం తీవ్రంగా శ్రమిస్తోన్న ఆమ్ ఆద్మీ పార్టీకి తృణమూల్ కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది. ఫిబ్రవరి 5న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మద్దతు ప్రకటించినట్లు ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన 'థాంక్యూ దీదీ' అంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. 'ఢిల్లీ ఎన్నికల్లో ఆప్‌నకు తృణమూల్ కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది. వివరాలు 2లో


# వ్యాపార దృష్టితో చూడొద్దు

● ప్రైవేట్ విద్యాసంస్థలకు మంత్రి పొన్నం హితవు

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి8:** ప్రైవేటు విద్యా సంస్థలు వ్యాపార దృష్టితో కాకుండా, భావి భారత పౌరులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. తెలంగాణ రికాగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్ లో పాల్గొన్న మంత్రి.. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ప్రైవేటు విద్యా సంస్థల పాత్ర కీలకమని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు సమాంతరంగా పనిచేసినపుడే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 60 శాతం విద్యార్థులు ప్రైవేటు సంస్థలల్లోనే చదువుతున్నారని, వ్యాపర దృష్టితో కాకుండా విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చాలనే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. తెలంగాణలో నాణ్యమైన విద్యను అందించేందుకు అందించేందుకు అందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, టీఆర్ఎస్ఎంఏ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. మధుసూధన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రైల్వేస్టేషన్లు, విమానాశ్రయాల వద్ద హెచ్ఎంపీవీపై స్క్రీనింగ్ టెస్టులు




**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 08:**దేశంలో హెచ్ఎంపీవీ కేసులు పెరుగుతున్నాయి. ఇప్పటి వరకు వైరస్ ఏడుగురికి పాజిటివ్‌గా తేలింది. కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. రైల్వేస్టేషన్లు, విమానాశ్రయాల వద్ద పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేసింది. దేశంలో హెచ్ఎంపీవీ ఇన్ఫెక్షన్ పెరుగుదల నేపథ్యంలో సివిల్ సర్జన్లందరికీ ఒక సలహా జారీ చేసినట్లు హర్యానా ఆరోగ్య మంత్రి ఆర్టీ సింగ్‌రావు తెలిపారు. హర్యానాలో ఇప్పటివరకు ఒక్క హెచ్ఎంపీవీ కేసు రికార్డవలేదని.. అయితే, ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. హెచ్ఎంపీవీ ముప్పు నేపథ్యంలో ప్రభుత్వాలు నిఘాను పెంచాయి. రైల్వేస్టేషన్లు, విమానాశ్రయాలతో పాటు రద్దీగా ఉండే ప్రాంతాల్లో స్క్రీన్ చేస్తున్నారు. దగ్గు, జలుబుతో ఆసుపత్రులకు వచ్చే రోగులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. వాటిని స్క్రీన్ చేయడంతో పాటు పలు రాష్ట్రాల్లో రోగులను ఉంచేందుకు ఐసోలేషన్ వార్డులను సైతం సిద్ధం చేస్తున్నారు. హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్ శ్వాసకోశ వ్యవస్థలో సమస్యలను కలిగిస్తుంది. రోగనిరోధక వ్యవస్థ బలంగా లేని వ్యక్తులకు ప్రమాదకరం. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తుల్లో ఎక్కువగా వ్యాప్తి చెందేందుకు అవకాశం ఉంది.

## కింగ్‌ఫిషర్ బీర్ ప్రియులకు చేదువార్త

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి8:** ఇది బీర్ ప్రియులకు పెద్ద షాక్.. ముఖ్యంగా కింగ్ ఫిసర్ బీర్‌ప్రేమికులకు మింగుడు పడదు. తెలంగాణకు కింగ్ ఫిషర్ల బీర్ల సరఫరా నిలిపివేస్తున్నట్లు యునైటెడ్ బ్రూవరీస్ కంపెనీ స్పష్టం చేసింది. తెలంగాణ స్టేట్ బేవరేజ్ కార్పొరేషన్ లిమిటెడ్ బకాయిలు చెల్లించకపోవడంతో.. ఈ నిర్ణయం తీసుకున్నట్లు యూబీఎల్ ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వం బీర్ల ధరలను పెంచింది కానీ.. తయారీదారులకు చెల్లించే బేస్ ధరను పెంచకపోవడంతో భారీ నష్టాలు వస్తున్నాయని యూబీఎల్ తెలిపింది. బీర్ల సరఫరా నిలిపివేతకు ఇది కూడా ఒక కారణమని కంపెనీ పేర్కొంది. తెలంగాణ నుంచి రూ. 900 కోట్లు రావాల్సి ఉందని పేర్కొంది. ఈ జాప్యం కూడా కంపెనీ నష్టాలకు కారణమైందని తెలిపింది. ఈ విషయాన్ని సెబీకి లేఖ ద్వారా తెలిపింది. కింగ్ ఫిషర్, కింగ్ ఫిషర్ స్ట్రాంగ్, కింగ్ ఫిషర్ అల్ట్రా, కింగ్ ఫిషర్ అల్ట్రా మ్యాక్స్‌తో పాటు ఇతర బ్రాండ్లను నిలిపివేస్తున్నట్లు యూబీఎల్ స్పష్టం చేసింది. నిజానికి తెలంగాణ రాష్ట్రంలో బీర్ల అమ్మకాలను పరిశీలిస్తే కింగ్ ఫిషర్ బ్రాండ్స్ 60 నుంచి 70 శాతం అధికంగా విక్రయం అవుతున్నట్లు తెలిపింది.

## ఏడాదిగా రాష్ట్రంలో వినాశకర కాంగ్రెస్ పాలన:బండి సంజయ్



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి8:**రాష్ట్రంలో గత ఏడాదిగా వినాశకరమైన కాంగ్రెస్ పాలన కొనసాగుతోందని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. అత్యాచార కేసులు 28.94 శాతం, మహిళల హత్యలు 13 శాతం, కిడ్నాప్‌లు 26 శాతం పెరిగాయని విమర్శించారు. బుధవారం ఆయన ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో మహిళలు ఒక్క రూపాయి కూడా లబ్ధి పొందలేదని, పైగా సాధికారతకు బదులు వారిపై దాడులు చేశారని, ఇళ్లను పడగొట్టారని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.ఏఐసీసీ ఫేక్ న్యూస్ ను వ్యాపింపజేసే వ్యక్తులతో నిండిపోయిందని కూడా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ చేసేది పాలన కాదని, మహిళలపై వ్యవస్థీకృత క్రూరత్వమని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ భద్రత ఇస్తామని వాగ్దానం చేసిందని, కానీ భద్రత ఎక్కడ ఉందని ప్రశ్నించారు. మహిళల ప్రాథమిక గౌరవం కూడా దాడికి గురవుతోందన్నారు. కాంగ్రెస్ హయాంలో 10 వేల మంది బహిరంగ ప్రదేశాల్లో వేధింపులకు గురయ్యారని ఆరోపించారు. కాంగ్రెస్ అబద్ధాలు, దోపిడీదారు, విధ్వంసకర పార్టీగా మారిందని తీవ్రంగా ఆరోపించారు.

## బ్యాంకు సిబ్బంది వేధింపులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య

**తొలి అక్షరం/కుమ్రంభీం ఆసిఫాబాద్,జనవరి 8:** తీసుకున్న రుణం చెల్లించలేదని బ్యాంకు సిబ్బంది బెదిరించడంతో ఓ వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ విషాదకర సంఘటన కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలం శివపూర్ గ్రామంలో చోటు చేసకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన కారం సంతోష్(35) అనే వ్యక్తి జిల్లా కొ-ఆపరేటివ్ సొసైటీ బ్యాంకులో లోన్ తీసుకున్నాడు. అయితే డబ్బుల కట్టలేదని బ్యాంకు సిబ్బంది డబ్బులు కట్టాలని బెదిరింపులకు గురిచేశారు. దీంతో మనస్తాపం చెందిన సంతోష్ పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. బాధితుడి కుటుంబ సభ్యులు బ్యాంకు సిబ్బంది పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## చంద్రబాబు లక్ష్యాలకు అండగా ఉంటా...

(మొదటి పేజీ తరువాయి)

ఎంతో మందికి ఉపాధి లభిస్తుందని భరోసా ఇచ్చారు.'నక్కపల్లిలో బల్క్‌డ్రగ్ పార్క్‌కు శంకుస్థాపన చేశాం. కేవలం 3 రాష్ట్రాల్లోనే ఇలాంటి పార్కులు వస్తున్నాయి. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో క్రిస్ సిటీ భాగం అవుతుంది. ఇప్పటికే శ్రీసిటీ ద్వారా ఏపీలో తయారీరంగం ఊపందుకుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు పునాదిరాయి వేశాం. రాష్ట్ర అభివృద్ధిలో రైల్వే జోన్ కీలకం కానుంది. రైల్వే జోన్ ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంది. రైల్వే జోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందుకుంటాయి. రాష్ట్రంలో ఇప్పటికే 7 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. అమృత్ భారత్ కింద ఏపీలోని 70కి పైగా రైల్వేస్టేషన్లు ఆధునికీకరణ చేపట్టాం' అని ప్రధాని మోడీ వివరించారు. మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు.

ఈ క్రమంలో నేడు విశాఖపట్నంలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మాట్లాడిన ప్రధాని తన అభిమానాన్ని చూపించే అవకాశం ఇప్పుడు వచ్చిందని పేర్కొన్నారు. తెలుగులో ప్రసంగం మొదలు పెట్టిన ప్రధాని మోదీ.. ఆంధ్ర ప్రజల ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఐదేళ్ల తర్వాత ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. చంద్రబాబు స్పీచ్‌తో సిక్సర్ కొట్టారని పేర్కొన్నారు. 60 ఏళ్ల తర్వాత దేశంలో మూడోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మోదీ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో చంద్రబాబు లక్ష్యాలకు మేం ఎప్పుడూ అండగా ఉంటామని ప్రధాని అన్నారు. ఏపీ ప్రజల ఆశలు, ఆశయాలకు మద్దతుగా నిలుస్తామని చెప్పారు. ఏపీకి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నామని, ఏపీతో భుజం భుజం కలిపి నడుస్తామని మోదీ పేర్కొన్నారు. ఇవాళ తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయని ప్రధాని వెల్లడించారు. దీంతోపాటు ఐటీ, టెక్నాలజీకి ఏపీ ప్రధాన కేంద్రం కానుందని ప్రధాని మోదీ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టులు ఏపీ అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేరుస్తాయని ప్రధాని మోదీ అన్నారు. 2030లోగా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయడమే మా లక్ష్యమని ప్రధాని తెలిపారు. నవయుగ పట్టణీకరణకు ఏపీ సాక్ష్యంగా మారబోతోందని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. విశాఖ ప్రత్యేక రైల్వే జోన్ డిమాండ్ చాలా కాలంగా ఉందని, చిరకాల కోరిక ఈరోజు నెరవేరిందన్నారు. రైల్వే జోన్ రాకతో వ్యవసాయంతోపాటు అనేక వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయన్నారు. ఏపీ అభివృద్ధి మా విజన్ అని మరోసారి గుర్తు చేశారు ప్రధాని మోదీ.'దేశంలో రెండు గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు వస్తుంటే.. అందులో ఒకటి విశాఖకు కేటాయించాం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా ఎంతోమందికి ఉపాధి లభిస్తుంది. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్‌కు శంకుస్థాపన చేశాం. 3 రాష్ట్రాల్లోనే ఇలాంటి బల్క్ డ్రగ్ పార్కులు వస్తున్నాయి. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో క్రిస్ సిటీ భాగం అవుతుంది. ఇప్పటికే శ్రీసిటీ ద్వారా ఏపీలో తయారీరంగం ఊపందుకుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు పునాదిరాయి వేశాం. రాష్ట్ర అభివృద్ధిలో రైల్వే జోన్ కీలకం కానుంది. రైల్వే జోన్ ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంది. రైల్వేజోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందు కుంటాయని ప్రధాని మోదీ అన్నారు. ప్రధాని మోడీ అంతకుముందు విశాఖలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. దీనికి భారీగా జనం హాజరై మోడీకి అభివాదం తెలిపారు. బహిరంగ సభలో ప్రధాన ప్రసంగాన్ని తెలుగులో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అనువాదం చేసి అందించారు.

## వేడెక్కిన ఢిల్లీ ఎన్నికల ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నప్పుడు ఇదే పథకాన్ని అమలుచేశామని గుర్తుచేశారు. ఎలాంటి షరతులు, పరిమితులు లేకుండా దీన్ని అమలుచేసినట్లు తెలిపారు. ఢిల్లీకి ఈ పథకం ఓ గేమ్‌ఛేంజర్ అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే 'ప్యారీ దీదీ యోజన' పథకం కింద ప్రతి మహిళకు ప్రతి నెలా రూ.2,500 ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.ఇదిలాఉండగా.. దేశ రాజధాని ఢిల్లీలో జరిగే ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. మొత్తం 70 శాసనసభ స్థానాలకు ఫిబ్రవరి 5న ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఇదిలావుంటే అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో ఢిల్లీ రాజకీయాలు వేడెక్కాయి. ఆప్, భాజపా ఏ వేదికా వదలకుండా విమర్శలు చేసుకుంటున్నాయి. ఈ సమయంలో 'సీఎం బంగ్లా' వివాదం రాజకీయ దుమారం రేపుతోంది. ఈ బంగ్లాను 'శీష్ మహల్ అంటూ భాజపా చేస్తోన్న విమర్శలను ఆప్ తిప్పికొడుతోంది. తాజాగా 'నిజాన్ని చూపిస్తాం' అంటూ ఆ పార్టీ సంజయ్ సింగ్, సౌరభ్ భరద్వాజ్ మీడియాను తీసుకొని ఆ అధికారిక నివాసం వద్దకు వెళ్లారు. అయితే వారి ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. మంత్రి, ఎంపీ అధికారాలను పోలీసులు అడ్డుకుంటున్నారని ఆప్ నేతలు మండిపడ్డారు. దాంతో సీఎం నివాసం ముందు గందరగోళ వాతావరణం నెలకొంది. 'ఎవరినీ లోపలికి అనుమతించ వద్దంటూ పైనుంచి ఆదేశాలు వచ్చాయని పోలీసులు చెప్పారు. ఈ పోలీసు చర్య భాజపాకు సంతోషాన్ని కలిగిస్తుంది' అని సౌరభ్ విమర్శించారు. తర్వాత సింగ్‌తో పాటు కొద్దిసేపు ధర్నాకు కూర్చొని.. ప్రధాని అధికారిక నివాసం ఉన్న లోక్‌కల్యాణ్ మార్గ్ వైపు వెళ్లారు. పీఎం నివాసం సమీపంలోనే పోలీసులు వారిని అడ్డుకున్నారు. మరోవైపు ఆప్‌నకు కౌంటర్‌గా భాజపా ఢిల్లీ సీఎం అధికారిక నివాసం వద్దకు వెళ్లినట్లు తెలుస్తోంది. ఢిల్లీలోని 6 ఫ్లాగ్ స్టాఫ్ రోడ్‌లో ఉన్న ప్రభుత్వ బంగ్లాను అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా ఉన్న సమయంలో అధికారిక నివాసంగా వినియోగించారు. ఈ బంగ్లాను 'శీష్ మహల్‌గా భాజపా అభివర్ణిస్తోంది. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ఆయన 7-స్టార్ రిసార్ట్‌గా మార్చుకున్నారని విమర్శించింది. దీనికి కౌంటర్‌గా పీఎం నివాసాన్ని 'రాజ్ మహల్' అంటూ విమర్శలు చేస్తోంది.

## కేటీఆర్‌కు హైకోర్టులో మరోమారు చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

ఉండేందుకు హైకోర్టు నిరాకరించింది. విచారణ సమయంలో లాయర్‌తో కలిసి కూర్చునే అవకాశం లేదని తేల్చి చెప్పింది. సీసీ టీవీ పర్యవేక్షణ లేదా కేటీఆర్ కనిపించేంత దూరంలో న్యాయవాది ఉండేందుకు అనుమతి ఇచ్చింది. ఏసీబీ అధికారులు విచారణ చేస్తున్నప్పుడు న్యాయవాది రాంచందర్‌రావు విజిబుల్ డిస్టెన్స్‌లో ఉండేందుకు హైకోర్టు అంగీకరించింది. నేరుగా కేటీఆర్ పక్కన విచారణలో పాల్గొనేందుకు నిరాకరించింది. రేపు ఏసీబీ అధికారుల ఎదుట విచారణకు హాజరుకావాలని కేటీఆర్‌కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. విచారణపై అభ్యంతరాలు ఉంటే మళ్లీ కోర్టుకు రావొచ్చని తెలిపింది. విచారణ సందర్భంగా న్యాయమూర్తికి కేటీఆర్ వెంట వెళ్లే లాయర్ పేరును న్యాయవాది ప్రభాకర్ రావు తెలిపారు. కేటీఆర్ వెంట మాజీ అడ్వకేట్ జనరల్ జే రామచంద్రరావు వెళ్తారని న్యాయమూర్తికి తెలిపారు. కేటీఆర్‌కు కనిపించే దూరంలో న్యాయవాది ఉంటారని జడ్జి చెప్పారు. కేటీఆర్‌ను ఒక గదిలో, లాయర్‌ను ఒక గదిలో కూర్చోబెట్టి.. విచారణ కనిపించేలా చర్యలు తీసుకోవాలని కోర్టు ఏఏజీకి సూచించింది. లైబ్రరీ విండో నుంచి కేటీఆర్ విచారణను చూడొచ్చని ఏఏజీ కోర్టుకు తెలిపారు. ఇక కేటీఆర్ విచారణను ఆడియో, వీడియో రికార్డు చేయాలని ఆయన తరపు న్యాయవాది కోర్టును కోరారు. ఇందుకు హైకోర్టు నిరాకరించింది. సీసీటీవీ పర్యవేక్షణలో కేటీఆర్‌ను విచారించాలని కోర్టు ఆదేశించింది.

## రూ.2,600 కోట్లతో గ్రామీణ రహదారుల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణాన్ని చేపడుతోందని అన్నారు. ఎర్రమంజిలోని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో రూరల్ ఇంజనీర్లతో మంత్రి సీతక్క బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఇంజినీర్ ఇన్ చీఫ్ కనక రత్నం, చీఫ్ ఇంజనీర్లు, సీఈలు, ఈఈలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రోడ్ల నిర్వహణ కోసం రూ.1600 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఇందుకు అనుగుణంగా రూరల్ ఇంజనీర్లు కార్యాచరణ సిద్ధం చేయాలని, కొత్త రహదారుల నిర్మాణ అంచనాలు పక్కాగా ఉండాలని సూచించారు. ఇష్టా రీతినా అంచనాలను సవరించొద్దని తెలిపారు. 30 మెట్రిక్ టన్నుల వాహనాలు నడిచేలా రోడ్ల సామర్థ్యాన్ని మెరుగుపరచాలని అన్నారు. ఇంజనీర్లే ఈ దేశ నిర్మాతలని అన్న మంత్రి మోక్షగుండం విశ్వేశ్వరయ్య, కాకతీయుల కాలం నాడు కట్టిన కట్టడాలు ఇంకా పటిష్టంగా ఉన్నాయని గుర్తు చేశారు. అదే రీతిన గ్రామీణ ప్రాంతాల్లోని ఇంజనీర్లు కట్టే నిర్మాణాలు 10 తరాలు ఉండేవిధంగా చూడాలని పేర్కొన్నారు. మహానగరాల్లో రోడ్లు మెరిసినట్టుగానే పల్లెల్లో రహదారులు మెరవాలని, ఆ బాధ్యత గ్రామీణ విభాగానికి చెందిన ఇంజనీరింగ్ అధికారులదేనని అన్నారు. పెరుగుతున్న రవాణా అవసరాలకు అనుగుణంగా రహదారుల నిర్మాణం జరగాలని అన్నారు. నాణ్యతపై రాజీ పడొద్దని, జిల్లా స్థాయిలో రూరల్ ఇంజనీర్లు ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహించాలని అన్నారు. పనుల పురోగతి నివేదికలను ప్రతి 15 రోజులకు నివేదించాలని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గుండివాగు బ్రిడ్జి 10 ఏండ్లుగా పూర్తికాలేదని, దీనివల్ల 40 మంది ప్రజలు వాగు దాటలేక మృత్యువాత పడ్డారని మంత్రి అన్నారు. గతంలో తన నియోజకవర్గంలో సరైన గ్రామీణ రోడ్లు లేక ఎంతో మంది ఆత్మీయులను రోడ్డు ప్రమాదంలో కోల్పోయానని చెప్పారు. పట్టణాల్లో ÷÷-లఓల్గ÷వర్లు, స్కై ఓవర్లు ఉన్నాయి, కానీ చాలా గ్రామాల్లో కనీస రోడ్డు సదుపాయం లేకపోవడం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. మారుమూల పల్లెలకు రహదారి సౌకర్యం కలిగిస్తేనే అసలైన అభివృద్ధి అని పేర్కొన్నారు. ఎస్టి వర్గానికి చెందిన తనకు పంచాయతీరాజ్ శాఖ అప్పగించారని అన్నారు. రూరల్ ఇంజనీర్లు సహకారం ఉంటే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని అన్నారు. రోడ్డు సదుపాయం లేని ఆవాసాలు, గ్రామాలు ఉండొద్దని, ఆ లక్ష్యంతో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ భాగం పని చేయాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.



## కేసులు అసలు సమస్యే కాదు

(మొదటి పేజీ తరువాయి)

నేను పోరాడతాను. భారాస నేతలు కేసు గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నేను తప్పు చేయలేదు.. ఎవరికీ భయపడను' అని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో భారాస డైరీని ఆ కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, నేతలు హాజరయ్యారు. అనంతరం పార్టీ నేతలను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడారు. ఫార్ములా ఈరేసు కేసు గురించి నేను చూసుకుంటాను. ఏసీబీ కేసు పెద్ద విషయం కాదు. నా కేసుల గురించి ఆందోళన, ఇబ్బంది లేదు' అని అన్నారు. సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తానని తెలిపారు. ఈ రేసులో ఒక్క పైసా కూడా అవినీతి జరగలేదని వెల్లడించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు రైతు, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. 2025లో బీఆర్ఎస్‌కు కొత్త కమిటీలు పూర్తి చేస్తామన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీలు నియమిస్తామన్నారు. ఈఏడాది పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకుంటామని తెలిపారు. జిల్లాల్లోనే పార్టీ క్యాడర్‌కు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతన్నకు జరుగుతోన్న మోసాన్ని ప్రజలకు వివరించాలని.. మెత్తంగా 30 శాతం రుణమాఫీ మాత్రమే జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ '2001లో కేసీఆర్ పార్టీ పెట్టిన నాడు ఉన్న ఇబ్బందులతో పోల్చితే ఇప్పుడు ఉన్నవి పెద్దవి కాదు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ బిడ్డగా, ఆయన తయారు చేసిన సైనికుడిగా నేను ఎంతో ధైర్యంగా ఉంటా. తెలంగాణలో 90 లక్షల మంది మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తున్నట్లు ఢిల్లీ కాంగ్రెస్ నేతలు అబద్దాలు చెబుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ.. ఆనాడు డైరీ ఆవిష్కరణలు ఉద్యమ కేంద్రాలుగా ఉండేవని... నేటి డైరీ ఆవిష్కరణ తిరిగి బీఆర్ఎస్‌ను అధికారంలోకి వచ్చేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి సంవత్సర కాలంగా చేసింది ఎగవేతలు, కేసులే అని వ్యాఖ్యలు చేశారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. డైవర్షన్‌లు తప్ప రేవంత్ రెడ్డి చేసింది ఏమిలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా వేస్తారని ఆరోపించారు. అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్‌లు పెంచిందన్నారు.ఎవరు ప్రశ్నిస్తే వాళ్ళ మీద కేసులు పెట్టి అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారు అంటూ ముఖ్యమంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి భూములకు ఆరులైన్ల రోడ్లు వేసుకుంటున్నారని.. అప్పులపై అసెంబ్లీలోనే ప్రభుత్వం నోరు మూయించామన్నారు. లగచర్ల రైతులకు అండగా కేటీఆర్ నిలబడ్డారని.. కేటీఆర్ ఉద్యమకారుడు, కార్యకర్తే అని తెలిపారు. ఆయనకు ఆపద వస్తే పార్టీ అంతా అండగా ఉండాలని కోరారు. కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టి అన్యాయంగా ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. దృష్టి మళ్లింపు తప్ప ప్రజలకు రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒక్కసారి రైతు భరోసా ఇచ్చి మళ్లీ ఎగ్గొడతారు. ఢిల్లీకి కమీషన్లు పంపేందుకు డబ్బులు ఉన్నాయి కానీ... పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవంటున్నారు. ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై అక్రమ కేసులు పెడుతున్నారని హరీశ్‌రావు అన్నారు.

## హ్యాట్రిక్ విజయం కోసం ఆప్ కృషి

(మొదటి పేజీ తరువాయి)

మమత దీదీకి వ్యక్తిగతంగా కృతజ్ఞతలు తెలుపుతున్నా. థాంక్యూ దీదీ. మా మంచి చెడుల్లో మీరు ఎల్లప్పుడూ అండగా నిలిచారు' అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. తాజా పరిణామంతో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌నకు మద్దతుగా నిలిచిన 'ఇండియా' కూటమి మిత్రపక్షాల జాబితాలో తాజాగా ఆప్ చేరడం గమనార్హం. గతంలో సమాజ్‌వాదీ పార్టీ, శివసేన (యూబీటీ) కేజ్రీవాల్‌కు మద్దతు ప్రకటిం చాయి. గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న ఆప్.. ఆ తర్వాత జరిగిన హరియాణా ఎన్నికల్లో ఒంటరి పోరాటం చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీలో మత్తం 70 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. 2015లో 67 స్థానాలు గెలుచుకొని తొలిసారి అధికారంలోకి వచ్చిన ఆప్.. ఆ తర్వాత 2020లో 62 సీట్లతో అధికారం నిలబెట్టుకుని ఇప్పుడు హ్యాట్రిక్ విజయం కోసం కృషిచేస్తోంది.



# తెలంగాణ వడ్డెర సంఘం నూతన కమిటీ ఎన్నికలు

**- కేశంపేట మండలానికి చెందిన దండుగుల దేవేందర్ కి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక**



**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి08:** తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అయిలమల్ల ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దండుగుల వెంకటరమణ అధ్యక్షతన జిల్లా ఉపాధ్యక్షుడు డెరంగుల కృష్ణ ఆధ్వర్యంలో షాద్ నగర్ డివిజన్ పరిధిలో కేశంపేట మండలం పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన దండుగుల దేవేందర్ నూతన జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఈరోజు ఎన్నిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఫరూక్ నగర్ మండలం అధ్యక్షుడు అలకుంట హన్మంతు డివిజన్ ప్రధాన కార్యదర్శిగా డెరంగుల యాదయ్య పల్లపు శ్రీనివాస్ డెరంగుల రమేష్ పాల్గొన్నారు.

# తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా కృష్ణంరాజు



**తొలి అక్షరం/చెన్నారావుపేట జనవరి 08:** చెన్నారావుపేట, ఉప్పరపల్లి గ్రామపంచాయతీలో విధులు నిర్వహి స్తున్న పంచాయతీ సెక్రెటరీ కృష్ణంరాజు తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నిక య్యారు. మంగళవారం వరంగల్ గ్రీన్ స్వేచ్ఛ ఫామ్ జాన్లో జరిగిన సమావేశంలో పంచాయతీరాజ్ కార్యద ర్శుల నూతన కమిటీ ఎన్నికల్లో కృష్ణంరాజు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షు లుగా సీనియర్ కార్యదర్శి రామారావు, జనరల్ సెక్రెటరీ బూర్ల మధు,రమ్య,శారద, నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

# నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్



**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి08:** షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, 25వ వార్డు కౌన్సిలర్ మాధురినందకిషోర్ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్లను మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆవిష్కరించారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం. ఎస్ నటరాజ్, కౌన్సిలర్ రెటికల్ నందీశ్వర్, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, గుండు అశోక్, సందీప్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు

**తొలి అక్షరం/బీర్కూర్, జనవరి8:** కామారెడ్డి జిల్లా బీర్కూర్ గ్రామంలో వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న పలు వాహనాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నంద ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# తండ్రిని కోల్పోయిన పిల్లలకు అండగా గంగరబోయిన రఘు

- ప్రతి నిత్యం పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం
- పేదవారికి కంటికి రెప్పలా ఎల్ల వేళలా అందుబాటులో రఘు



**తోలి అక్షరం/మరిపెడ జనవరి 8:** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాల వల్ల దళిత కుటుంబానికి చెందిన కన్నెకంటి రమేష్ గుండెపోటుతో మరణించాడు మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు పెద్ద కుమార్తె సుమారు 3 ఏండ్ల పాప చిన్న కుమార్తె 8 రోజుల పాప కావడంతో కనీసం తమ తండ్రిని కూడా గుర్తుపట్టలేని స్థితిలో ఉన్న చిన్నారులు ఇప్పుడు తండ్రిని కోల్పోయి అనాథగా మారిపోయారు కాగా విషయం తెలుసుకున్న విషయం తెలుసుకున్న కురవి కి చెందిన రఘు తన ఫాలోవర్స్ ఇరాక్ ఆర్మీ బేస్ లో ఉద్యోగరీత్యా ఉండే మను అనే దాతని సంప్రదించగా వారు స్పందించి ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యం ఇవ్వడం జరిగింది రఘుకు కి మరియు దాతకు కుటుంబ సభ్యులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో చింతమల్ల రాజు, కొత్తపెల్లి నవీన్,బండారి కార్తీక్,తదితరులు పాల్గొన్నారు

# మండలంలో వివిధ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ బుదారపు శ్రీనివాస్

- విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పరిశుభ్రంగా ఉండాలని అన్నారు





**తొలి అక్షరం/పెద్దవంగర జనవరి 8:** పెద్దవంగర మండలం లోని బొమ్మకల్ జిల్లా పరిషత్ సెకండారి పాఠశాల మరియు పోచారం ప్రాథమిక పాఠశాల సందర్శించి నారు ఎం ఈ ఓ శ్రీనివాస్ సార్ మాట్లాడుతూ విద్యార్థుల సమర్థ్యల పెంపునకు చేయవలసిన బోధించవలసిన వ్యూహాలను ఉపాధ్యాయులకు వివరించినారు విద్యార్థులకు తెలుగు ఇంగ్లీష్ గణితం నందు చదవడం వ్రాయడం మాట్లాడే విదంగా విద్యార్థుల ను తయారు చేసి వారి భవిష్యత్ బాటలు వేయాలన్నారు పాఠశాల నిర్వహిస్తున్న రికార్డులను పర్షిలించారు విద్యార్థులకు పెట్టె మధ్యాహ్న భోజనంను పరిశీలించినారు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కూరగాయలు ఆకుకూరలు తాజాగా ఉండేలా చూసుకొని వంట చేయాలని అన్నారు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు రాబోయే రెండు నెలలు కీలకం అని పరీక్షల కోసం సిద్ధం కావాలని ప్రోత్సహించినారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభారాణి. తిరుపతి రెడ్డి. ఉపాధ్యాయులు బాలరాజు. సి ఆర్ పి రంగన్న . తదితరులు పాల్గొన్నారు

# అవసరం మేర యూరియాను వాడండి అధిక దిగుబడి సాధించండి

- అసలు యూరియాలో ఏముంది ఎలా పనిచేస్తుంది
- మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో స్వామినాథ



**తొలి అక్షరం/పెద్దవంగర జనవరి 8:** అవసరం మేర యూరియా వాడండి అధిక దిగుబడి పొందండి అని మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ఏవో స్వామినాథ రైతులకు సూచనలు ఇస్తూ అసలు యూరియాలో ఏముంది ఎలా పని చేస్తుంది యూరియా 46% నత్రజని కలిగిన అత్యంత శక్తివంతమైన ఎరువు తెల్లని గుళికల రూపంలో ఉన్న ఈ ఎరువు వెదజల్లుట అనుకూలంగా ఉంటుంది తేలికగా నీటిలో కరిగి మొక్కకు అందుబాటులోకి మారుతుందివిచక్షణ రహితంగా యూరియా వాడితే ఏమవుతుంది?యూరియా తేలికగా నీటిలో కరుగుతుంది గాలిలో కలిసిపోతుంది కనుక గాలి నీరు కాలుష్యం చివరకు తల్లిపాలు కాలుష్యం ధాన్యపు పైర్లు విపరీతంగా పెరిగి పడిపోవడం పూత ఆలస్యంగా వచ్చి పంట కలం పెరగటం తాను గింజలు ఏర్పడడం జరుగుతుంది బెల్లం దగ్గరకు చీమలు చేరినట్లు అధికంగా యూరియా వాడిన పంట చేలా దగ్గరికి చీడ పీడలు సులభంగా చేరుతాయి ఆర్థిక పెట్టుబడులు పెరగడం దిగుబడి తగ్గిపోవడం యూరియాతో లాభం ఎలా పొందాలి?పైరుకు నత్రజని అవసరం మొదటి నుంచి చివరి వరకు ఉంటుంది 3-నుండి 4 దపాలు గా యూరియా వేయాలియూరియా వేసేటప్పుడు తేమ ఉండేలా చూడాలి వరి నాట్లు వేసినప్పుడు పిలక దశలో చిరపోట్ట దశలో యూరియా వేయాలి అంతేకాదు నీరు తీసివేసి బురద పదును మీద యూరియా చల్లి 24 గంటలకు లేదా 48 గంటల తర్వాత నీరు పెట్టాలి యూరియా వేప పిండి కలిపి వేసుకుంటే నత్రజని సామర్థ్యం పెరుగుతుంది అంతేకాదు చీడపీడలను అరికడుతుంది 50 కిలోల యూరియాను 5 కిలోల వేప పిండి లో కలపాలి భూమిలో తగిన తేమ లేనప్పుడు ఎరువును వేసిన తర్వాత నీరు పెట్టడానికి వసతి లేనప్పుడు సమస్యాత్మక భూములలో నత్రజని అందించడానికి సాధారణంగా అన్ని పంటల మీద పలవృక్షములు మీద 2 లేదా 3 శాతం యూరియా ద్రవాన్ని పిచికారి చేయాలి మెట్ట పైర్లలో యూరియా వెదజల్లుట కానీ మొక్క ప్రక్క గుంతలో వేసి మట్టి కప్పడం వలన యూరియా వృధా కాకుండా అరికట్టవచ్చును ఎక్కువ మోతాదులో వేసే యూరియా ఆకర్షిస్తుంది చీడపీడలను అధికం చేస్తుంది పెట్టుబడులను అవసరం మీద యూరియాను వాడండి అధిక దిగుబడి సాధించండి అంటూ మండల వ్యవసాయ శాఖ అధికారి స్వామి నాథ్ తెలియచేసినారు

# మండల కేంద్రంలో పేద ప్రజల వైద్య సౌకర్యం కోసం వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పనులు చేపట్టాలి



**తొలి అక్షరం/పెద్దవంగర జనవరి 8:** పెద్దవంగర మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య. మాట్లాడుతూ గత సంవత్సరం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మంజూరు చేయించిన పనులు మొదలు పెట్టకపోవడం గ్రామాల్లో మండల కేంద్రంలోని అభివృద్ధి కుంటపడి పోయిందని మండలం అభివృద్ధి నోచుకోక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారుప్రజల ఆరోగ్యరీత్యా పేద ప్రజలు వైద్య సౌకర్యం కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు ఎమ్మెల్యేగా గెలిచి సంవత్సరం అయినా కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం కోసం స్థలం చూడకపోవడం బాధాకరమని అన్నారు చిట్యాల గ్రామంలో గత సంవత్సరంలో 33 /11 కె.వి సబ్ స్టేషన్ మంజూరు అయి ఉండి నిర్మాణం పనులు మొదలు పెట్టకపోవడం రైతులకు నాణ్యమైన కరెంటు ఇవ్వక రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు మంజూరు చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పనులు కమ్యూనిటీ హాల్లో బీటీ రోడ్స్ దేవాలయం నిర్మాణం పనులు చేపట్టకపోవడం మండలం అభివృద్ధి వెనుక పడి యిందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ. మండల యూత్ అధ్యక్షులు కాసాని హరీష్. మాజీ సర్పంచ్ చింతల భాస్కర్.పటేల్ నాయక్.బాలు నాయక్.సమ్మయ్య. పాలకేంద్ర చైర్మన్ మాజీ ఎంపీటీసీలు వెంకట్రామయ్య. గ్రామ పార్టీ అధ్యక్షులు రెడ్డబోయిన గంగాధర్.యూత్ నాయకులు కేశబోయినసుభాష్ చంద్ర బోస్. జాటోత్ శంకర్ బానోత్ భుజా నాయక్, కుందూరు అనుదీప్. ఎంపీపీ మాజీ విద్యా కమిటీ చైర్మన్ యాసారపు వెంకటయ్య. ధర్మారపు యాకయ్య.రాయరపు స్వామి. గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు మందపురి సతీష్. నిమ్మల నివాస్.తదితరులు పాల్గొన్నారు

# డెక్క లింగమ్మకి నివాళి అర్పించిన పిసిసి సభ్యులు సొంటి రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అమీన్ పెట్ గ్రామానికి చెందిన డెక్క లింగమ్మ అనారోగ్యంతో మరణించగా మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఎ జి పి అడ్వకేట్ బండి శివకుమార్,మండల నాయకులు అమీన్పేట్ క్లస్టర్ ఇన్చార్జి కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్,పోలిశెట్టి భాను,అమీన్ పేట గ్రామం మాజీ సర్పంచ్ గరికపాటి హనుమంతరావు, చిలుపురి యాకయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు కుల్ల సుధాకర్,గరికపాటి కోటేశ్వరరావు, డెక్క సాంబరాజు,టైలర్ యాకూబ్,లాలు తదితరులు మృతురాలికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# మొక్కజొన్న పంటలో యూరియా వాడకం వలన నష్టాలు

**- మండల వ్యవసాయ అధికారి నెక్కొండ**






**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో ప్రస్తుత యాసంగి సీజన్లో మొక్కజొన్న పంట సాగు విస్తీర్ణం 10,825 ఎకరాలు ఇందుకోసం పంట పూర్తయ్య సమయం వరకు కావాల్సిన యూరియా 54,125 బ్యాగులు లేదా 2435 మెట్రిక్ టన్స్, నెక్కొండ మండలంలో నేటి వరకు రైతులకు సరఫరా చేసిన యూరియా 37,822 బ్యాగ్స్ లేదా 17 వందల మెట్రిక్ టన్స్ మొక్కజొన్న పంటకు ఎకరాకు సిఫారసు చేయబడిన యూరియా కేవలం నాలుగు నుంచి ఐదు బ్యాగుల, యూరియా ఇట్టి యూరియాను మొక్క మొదల వద్ద పడేలాగా వేయాలి. పంటకు వాడాల్సిన పూర్తి యూరియాలో పావుభాగం అనగా రెండు బ్యాగులు ఎకరానికి, పంట 20 రోజుల దశ వరకు వాడాలి. మిగిలిన 3 బ్యాగ్ యూరియాను పంట దశ 45-50 రోజుల వయసు వరకు వాడుకోవాలి.కానీ ప్రస్తుతం మండలంలో రైతులు ఒక ఎకరానికి 10 నుంచి 15 బ్యాగ్ యూరియాను వాడుతున్నారు. దీని వలన మార్కెట్లో యూరియా దొరకకపోవడం . అధిక యూరియా వాడకం వలన పంటకుమొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఆశించు తీవ్రంగా నష్టపరుచును. రైతులు మొక్కజొన్న పంటలో డిఏపి మరియు కాంప్లెక్స్ ఎ రువులను వాడుకోవడం లేదు కేవలం యూరియాను మాత్రమే వాడుచూచున్నారు. 45 కేజీల యూరియా పూర్తి ధర 2365 రూపాయలు ఎందుకుగాను ప్రభుత్వం ద్వారా సబ్సిడీ 2099 రూపాయలు సబ్సిడీ పోను రైతుకు రెండు వందల అరవై ఏడు రూపాయలకు లభిస్తుంది. మొక్కజొన్న పంటలో యూరియా అధిక వాడకం వలన పంట దిగుబడి తగ్గడమే కాకుండా కత్తెర పురుగు వలన రాబోవు సంవత్సరాలలో మొక్కజొన్న సాగు విస్తీర్ణం తగ్గడానికి అవకాశం ఉంది. కావున రైతులందరూ మొక్కజొన్న పంటలో సిఫారసు చేయబడిన యూరియా అనగా ఎకరానికి నాలుగు నుంచి ఐదు బ్యాగులు మాత్రమే వాడుకోవాలి.

# ఏఐఏ డబ్ల్యూ, ఎస్ఎఫ్ఐ,సిఐటియు, ఏఐకెఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టోర్నమెంట్

**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న జిల్లా స్థాయి కబడ్డీ, వాలీబాల్, స్త్రీ,పురుషులకు 25 సంవత్సరాల లోపు వారికి క్రీడలు నిర్వహించబడును, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నమిండ్ల స్వామి మాట్లాడుతూ మరుగున పడుతున్న గ్రామీణ ప్రాంతాల క్రీడలను ఉద్దేశించి వారి యొక్క నైపుణ్యాన్ని మెరుగుపరుస్తూ వరంగల్ జిల్లాలో ఉన్నటువంటి యువత క్రీడాకారులు ఈ చక్కటి అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ వినోద్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా కమిటీ నాయకులు మొగిలి జనార్దన్ రెడ్డి, పీఈటీలు విద్యోదయ హై స్కూల్ పిఈ టి వెంకట్, గౌతమి విద్యానికేతన్ హై స్కూల్ పిఈటి సురేష్,సెయింట్ థెరీసా



హై స్కూల్ పి ఈ టి రఘు,ఫాదర్ కొలంబో పి టి శ్రీధర్, అప్పర్రావుపేట పిఈ టి రమేష్, రెడ్లవాడ ఆర్ డి ఎఫ్ స్కూల్ నాగేశ్వర్, నెక్కొండ మోడల్ స్కూల్ రమేష్, అమీనాబాద్ పిఈటి రమేష్ ను పాల్గొన్నారు. క్రీడలు నిర్వహించు తేదీలు 12,13 కబడ్డీ వాలీబాల్. నిర్వహించు స్థలం : జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నెక్కొండ. ఎంట్రీ ఫీజు ?700/ – ఫోన్ పే నెంబర్ 8978622352, కబడ్డీ మొదటి బహుమతి పదివేల పదహారులు,రెండవ బహుమతి 7000, మూడవ బహుమతి 5000, నాలుగో బహుమతి 3000.వాలీబాల్ ప్రైజ్ మనీ ప్రథమ బహుమతి 6000 /- ద్వితీయ బహుమతి 4000/- సంప్రదించ వలసిన నెంబరు : 8790146083,భానోత్ వినోద్ ఎస్ ఎఫ్ ఐ,7993970750, శారద,9948835866 రమేష్ ఆటలకు నియమ నిబంధనలు వర్తిస్తాయి యంపర్లదే తుది నిర్ణయం.

# అన్నదాతల కళ నెరవేరిన వేళ..!!

- ప్రభుత్వ దాత్రుత్వం.. ఎమ్మెల్యే చొరవ..
- నారాయణ పురం,ఆలేరు రైతులకు"అడవిభూమి"అనేపదము నుండి విముక్తి..
- రైతు ప్రభుత్వంనకు ఇది నిదర్శనం , ఎమ్మెల్యే మురళి నాయక్..

**తొలి అక్షరం/నెల్లికుదురు,జనవరి 8:** ప్రభుత్వ తప్పిదామా, లేక అధికారుల తప్పిదమా, ఆ ఊరి రైతుల పాలిట శాపమైంది. రైతులు ధర్నాలు రాస్తారోకోలు చేసిన సంఘటనలు ఎన్నో ఎన్నెన్నో, నేడు ప్రజా ప్రభుత్వం వచ్చి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడానికి ప్రభుత్వ దాతృత్వం, స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ చొరవతో ఆ గ్రామాల రైతుల కల నేడు నెరవేరింది. వివరాలు కి వెళ్తే మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు ఉమ్మడి మండలానికి చెందిన ఎన్నో ఏళ్లుగా ఉన్న నారాయణపురం,ఆలేరు భూముల సమస్యకు ప్రజా ప్రభుత్వం లో పరిష్కారం లభించింది.గత ప్రభుత్వం తప్పిదం వల్ల కొన్నేళ్లుగా వివాదాస్పదంగా మారిన భూముల విషయంలో నియోజకవర్గంలోని ఆలేరు, నారాయణపురం గ్రామ రైతులకు



ప్రజా ప్రభుత్వం లో సర్వేనెంబర్ పట్టాదారు కాలంలో ఉన్న 'అడవి/ ఫారెస్ట్' అనే పదాలను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ తాజాగా ఉత్తర్వులు జారీ చేయడంతో రైతుల కష్టాలు గట్టెక్కాయి. పట్టాదారు కాలంలో 'అడవి, ఫారెస్ట్' అని వస్తుందని సంబంధింత రైతులు ఎమ్మెల్యే మురళీ నాయక్ దృష్టి కి తీసుకవచ్చారు. దీంతో సంబంధిత సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయమై జిల్లా రెవెన్యూ, అటవీశాఖాధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి అవి పట్టా భూములుగా నిర్ధారించి ప్రభుత్వానికి నివేదిక అందించారు. నివేదిక ఆధారంగా 'అడవి/ ఫారెస్ట్' ల పేర్లను తొలగించాలని ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీచేశారు.ఇటీవలి అసెంబ్లీ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ రైతులకు సంబంధించి భూములపై తమ గళని వినిపించి ,రైతులకు సహాయం చేయాలనే ఆలోచనతో తన దాతృత్వంను చూపారు.గత పదేళ్లు ప్రభుత్వ పరంగా పొందే టువంటి రైతుబంద్ కు దూరం, బ్యాంక్ రుణాలకు నోచుకోలేదని నారాయణపురం, ఆలేరు గ్రామాలకు చెందిన రైతులు స్థానిక ఎమ్మెల్యే బుక్కే ఊరిలో నాయక్తో కలిసిసంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈ విషయం పై స్పందించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులకు ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అర్హులైన రైతులకు పట్టాలు జారీ చేయాలని సంబంధం లేని వ్యక్తుల పేరిట భూములు తారు మారు కాకుండా చూడాలని కోరారు.త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని ఎలాంటి అవినీతికి తావులేకుండా సమస్యను పరిష్కరిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ పని తీరు పట్ల హర్షం వ్యక్తం చేస్తు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# జూనియర్ కళాశాల విద్యార్థులకు అన్నదాతగా...

- ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషి అభినందనీయం
- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్
- ఎమ్మెల్యే కృషిని అభినందించిన ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం

**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి08:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి షాద్ నగర్ ఎమ్మెల్యే చేస్తున్న కృషి అభినందనీయమని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ కమిటీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను క్యాంపు కార్యాలయంలో అభినందించి సత్కరించింది. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ,, ప్రభుత్వ కళాశాలకు సుమారు 800 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమం తన వంతుగా తీసుకున్న ఎమ్మెల్యే నిర్ణయాన్ని వారు అభినందించారు. పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి గ్రామీణ ప్రాంతం నుంచి పట్టణ ప్రాంతానికి విద్యను అభ్యసించడం కోసం వారికి ఎమ్మెల్యే తన సొంత నిధులతో మధ్యాహ్నం భోజనం పెట్టించడం చాలా ఆనందం దాయకమన్నారు భవిష్యత్తులో ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం కోసం వ్యక్తిగతంగాను మరియు ప్రభుత్వ పరంగాను ఎమ్మెల్యే కృషి చేయాలని వారు కోరారు.షాద్ నగర్ నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించాలని. తదితర ప్రభుత్వ విద్యాసంస్థలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వారు ఎమ్మెల్యేలను కోరారు. అదేవిధంగా ఎమ్మెల్యే జూనియర్ కళాశాల విద్యార్థులకు అన్నదాతగా మారిన తీరును చూసి ప్రజలు హర్షధ్వనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు దశరథ్ , కేశవులు, రామకృష్ణ, దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేర్ మోడల్ హైస్కూల్ 32వ వార్షికోత్సవం

- హాజరైన టీజేఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

**తొలి అక్షరం/హైదరాబాద్, జనవరి 08 :** తెలంగాణ, ఏపీలో విద్యార్థులను మార్కుల కొలమానంతో మాత్రమే చూడటం విద్యావ్యవస్థలో చెడు సంప్రదాయం ఉందని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు వారికి ఆసక్తి ఉన్న ఇతర అంశాలపై ప్రోత్సహించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ మేరకు బుధవారం నల్లకుంట కేర్ మోడల్ హై స్కూల్ 32వ వార్షికోత్సవం రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కోదండరాం హాజరై మాట్లాడుతూ కేర్ మోడల్ హై స్కూల్ లో విద్యతో పాటు కల్చరల్ యాక్టివిటీస్, స్పోర్ట్స్, వివిధ రంగాల్లో విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికితీయడం గొప్ప విషయం అని కోదండరాం అన్నారు. తమ సంస్థ గత 32 సం.లుగా చదువు ఒక్కటే కాకుండా వాల్యూ ఎడ్యుకేషన్ మీద దృష్టి పెట్టమని పాఠశాల ప్రిన్సిపాల్ ఆవుల పద్మ అన్నారు. కేర్ మోడల్ లో చదుకున్న పూర్వ విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు. చదువుతో పాటు సంస్కృతి, సంప్రదాయాలు అందిపుచ్చే విధంగా కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, స్కిట్స్, వెస్ట్రన్, ఫోక్ డాన్సులతో అలరించారు. ఈ వార్షికోత్సవంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వింగ్ కమెండర్ ఎబి.భూషణ్, నల్లకుంట కార్పొరేటర్ అమృత, ప్రెసిడెంట్ డాక్టర్ ఆవుల రాంచందర్, టీచర్లు నిర్మల, వెన్నెల, శిరీష, విజయ లక్ష్మి, మన్సీ జైన్, కీర్తి, రజిని, నిర్మల, లత, లావణ్య పాల్గొన్నారు.



# కూచిరాజ్ పల్లిలో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు



**తొలి అక్షరం/మంథని:** కూచిరాజుపల్లిలో బుధవారం రోజున గ్రామస్తులందరూ కలిసి సంక్రాంతి పండుగకి ముందర ప్రతి ఏటా నిర్వహించే పెద్దమ్మ తల్లి బోనాల కార్యక్రమాన్ని పిల్లలు,పెద్దలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి కొబ్బరికాయ, పసుపు,కుంకుమాలను మొక్కుబడిగా సమర్పించి తమ పిల్ల పాపలను చల్లగా చూడమని వేడుకుంటూ బోనాలని నైవేద్యంగా అమ్మవారికి అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు,ప్రజలు,మహిళలు పాల్గొన్నారు.

# సింగరేణి క్యాలెండర్ ఆవిష్కరించిన జి.యం.లు..



**తొలి అక్షరం/రామగిరి:** సింగరేణి నూతన సంవత్సర (2025) క్యాలెండర్ ను అర్జీ -3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు బుధవారం జీ.యం కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్యాలెండర్లను అర్జీ -3 ఏరియా, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలోని వివిధ గనులు, విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు అందజేయబడునని తెలిపారు. సింగరేణి సంస్థలోని వివిధ గనులలో వినియోగిస్తున్న సాంకేతికత, అత్యాధునిక యంత్రాలు, సంస్థ ద్వారా చేపట్టిన వివిధ కార్యక్రమాలు, ఉద్యోగుల సంక్షేమం మొదలగు చిత్రాలతో ఈ క్యాలెండర్ రూపొందించడం జరిగిందని అన్నారు. ఉద్యోగులందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, బి.శ్రీనివాస్, ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖరబాబు, డిజియంలు కె.చంద్రశేఖర్, పి.రాజారెడ్డి, బి.వి.సత్య నారాయణ, డిప్యూటి ఎస్టేట్స్ మేనేజర్ కె.ఐలయ్య, ఇంఛార్జ్ పర్సనల్ విభాగాధిపతి గుర్రం శ్రీహరి, ఇతర విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గోన్నారు.

# ఆకట్టుకున్న గొల్లసుద్దుల ప్రదర్శన..!

**- కలెక్టర్ ప్రశంసలు పొందిన ఖని కళాకారులు**

**తొలి అక్షరం/గోదావరిఖని: జనవరి 08:** కరీంనగర్ కళాభారతిలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ కరీంనగర్ మానేరు విద్యాసంస్థలు సంయుక్తంగా మంగళవారం నిర్వహించిన వేడుకలలో గోదావరిఖని కళాకారులు ప్రదర్శించిన గొల్లసుద్దుల ప్రదర్శన కళాభిమా నులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ ఉత్సవాలలో గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్య బృందం కనుమరుగు అవుతున్న జానపద కళారూపాల గురించినీ పాట లెటు వాయెరో ఓరన్న అనే సుద్దులను ప్రదర్శించి కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, నగర మేయర్ వై సునీల్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి లచే ప్రశంసలు అందుకున్నారు. ఈ ప్రదర్శనలో కనకం రమణయ్యతో పాటు మాదరి శ్రీనివాస్, నూకలమొండి, నాగుల శ్రీనివాస్, లెల్లెల వెంకటేశ్వరరావు,కాసర్ల పోచమల్లు, అట్ల జగ్గయ్య, సలిగంటి సంపత్ తదితర కళాకారులు పాల్గొని ఫోక్ ఆర్ట్స్ అకాడమీ తెలంగాణ జన జానపద వృత్తి కళాకారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గుండ్ర కృపాదానం, విష్ణుదాస్ గోపాల్ రావు ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.



# ఐనవోలు జాతర ఆహ్వాన పత్రికను సీఎం రేవంత్ రెడ్డికి అందజేసిన మంత్రి కొండా సురేఖ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**తొలి అక్షరం/హనుమకొండ, జనవరి 8 :** హైదరాబాద్ జూబ్లీహిల్ లోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని వారి నివాసం నందు ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలు - 2025 పురస్కరించుకొని, (ఈ నెల 11 నుండి 18 వరకు) జరిగే ఉత్సవాల సందర్భంగా అటవీ దేవాదాయ ధర్మాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులతో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, టేస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు కలిసి వేదమంత్రాలు నడుమ శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మానీ శేఖర్ రావు, కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ చోటు, జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, కర్ర హరీష్ రెడ్డి, బొమ్మినేని రాకేష్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్, కత్తి సుధీర్ గౌడ్, ఉత్సవ కమిటీ సభ్యులు కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండల సుదర్శన్ బందెల వెంకన్న, దారం పూర్ణచందర్ బండ సరిత గుంటి కుమారస్వామి కొండేటి మమత సునావత్ కీమా నాయక్ కూస చిరంజీవి పెండ్లి సంపత్, దోమకొండ హరీష్ నూతన గంటి రాజు అల్లం కొండ రమేష్ దాత సిరిమిళ్ళ వరలక్ష్మి, పూజారి పాతరాలపాటి రవీందర్, ఆలయ ఈవో నాగేశ్వరరావు, పండితులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశోధనలు పారిశ్రామిక, సామాజిక అభివృద్ధికి తోడ్పడాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి







**తొలి అక్షరం/కరీంనగర్,08జనవరి:** కళాశాలలు పరిశోధనా కేంద్రాలుగా పరిణమించాలని, పరిశోధనా ఫలితాలను క్షేత్రస్థాయిలో అమలు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. పరిశోధన ద్వారా కనుగొన్న అంశాలు వ్యాపార, వాణిజ్య సామాజిక అభివృద్ధికి తోడ్పడాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ అటనామస్ కళాశాల కామర్స్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం, తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఆర్థిక సహకారంతో, ఆచార్య కల్వకుంట రామకృష్ణ అధ్యక్షతన నిర్వహిస్తున్న ఎమర్జింగ్ ట్రెండ్స్ అండ్ చాలెంజెస్ ఇన్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా పాలనాధికారి పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ UPI చెల్లింపుల్లో భారత దేశం అగ్రగామిగా ఉందని, UPI ఆలోచన ఒక చిన్న పరిశోధనా పత్రం ద్వారా పుట్టినదే అని అన్నారు.స్టాక్ మార్కెట్, సోషల్ మీడియా, బ్యాంకింగ్, బీమా రంగంపై సెమినార్ సెమినార్ నిర్వహించడం, పెద్ద సంఖ్యలో సెమినార్ కు హాజరు కావడం గొప్ప విషయమని అన్నారు. ఇది ఎస్ఆర్ఆర్ కళాశాల విశ్వసనీయతకు పరిశోధనలకు అద్దం పడుతుందని అన్నారు. మహిళా సంఘాల బలోపేతానికి బ్యాంకింగ్ వ్యవస్థ ముఖ్య కారణమని అన్నారు. బీమా రంగంపై చిన్న మధ్యతరగతి కుటుంబాలకు అవగాహన ఉండాలన్నారు. అన్ని విధాలుగా భద్రతకు బీమా అవసరమని అన్నారు. ప్రతి పనికి సాంకేతికత చాలా ముఖ్యమైనదని అన్నారు. వ్యాపార అభివృద్ధికి సోషల్ మీడియా ఉపకరిస్తుందన్నారు. డిజిటల్ లావాదేవీలు పెరిగినప్పటికీ అంతే స్థాయిలో సైబర్ మోసాలకు గురవుతున్నారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ కలువకుంట రామకృష్ణ మాట్లాడుతూ రెండు రోజుల సదస్సు యువ పరిశోధకులకు స్ఫూర్తి నిస్తుందని అన్నారు. కళాశాలల్లో మునుముందు అన్ని విషయాల్లో సెమినార్లు నిర్వహిస్తామని తెలిపా రు. ఈ సదస్సు నిర్వహణ కార్యదర్శి డాక్టర్ ఎం.మల్లారెడ్డి మాట్లాడుతూ రెండు రోజులు జరిగిన ఈ సదస్సులో దేశవ్యాప్తంగా సుమారు 146 మంది ఔత్సాహిక పరిశోధకులు రిజిస్ట్రేషన్ చేసుకుని పత్రసమర్పణ చేశారన్నారు. ఒమన్ నుంచి కూడా ఆన్లైన్ లో పత్ర సమర్పణ చేశారన్నారు. కాంపెల్లి అభిరామ్, డా. కంచు తిరుపతి, డా. ఆర్ కిరణ్ కుమార్, డా. ఆర్. వెల్ విజి లను ఉత్తమ పరిశోధనా పత్ర సమర్పకులుగా అవార్డులకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో శాతవాహన విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవి కుమార్, ఎల్ ఐ సి సీనియర్ మేనేజర్ SV ప్రసాద్ రావు, కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ పి.నితిన్, టి.రాజయ్య, సెమినార్ నిర్వహణ కార్యదర్శి డాక్టర్ మల్లారెడ్డి, డా. కే సురేందర్ రెడ్డి, అధ్యాపకులు టి. శ్రీనివాస్, స్టాఫ్ క్లబ్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# బీజేపీ మాజీ ఎంపీ దిష్టిబొమ్మ దహనం

**తొలి అక్షరం/కరీంనగర్ జిల్లా , 08జనవరి:** తిమ్మాపూర్ మండలం లోని అల్గునూర్ చౌరస్తాలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అట్ల అనిల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ మాజీ ఎంపీ రమేష్ భూదురి దిష్టిబొమ్మను కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని మండలంలో గల అలుగునూర్ గ్రామ ప్రధాన చౌరస్తాలో దహనం చేశారు. అనంతరం మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అట్ల అనిల్ ముదిరాజ్ మాట్లాడుతూ.. "దేశానికి స్వాతంత్ర్యం తేవడం లో కీలకపాత్ర పోషించిన కుటుంబం నుంచి మొదటిసారిగా ఎంపీ అయిన ప్రియాంక పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటని విమర్శించారు. బీజేపీ ఎంపీని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి గారి పిలుపుమేరకు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు, ఎల్కపెల్లి సిద్ధార్థ, తొర్తి అరవింద్, ఎండీ షారుక్, సముద్రాల అనిల్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు, శానకొండ శరత్, జనగం ప్రణయ్, మహేష్ చంద్ర, మండల అధ్యక్షుడు కోండ్ర సురేష్, కర్ర మణికంఠ, అడేపు అజయ్, రాపోలు నవీన్, కర్రవుల సందీప్, మండల ఉపాధ్యక్షుడు ముక్కెర సతీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు సతీష్, వినయ్, సాయి చరణ్, శ్రీకాంత్, సాయి, రాకేష్, అనిల్, ప్రవీణ్, అజయ్, శ్రీకాంత్, మహేష్, పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన అవసరం

- సుబేదారి ఇన్స్పెక్టర్ పి. సత్యనారాయణ రెడ్డి







**తొలి అక్షరం/హనుమకొండ, జనవరి 8 :** సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు యువత, పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సుబేదారి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి అన్నారు.బుధవారం సుబేదారి పోలీస్ స్టేషన్ హంటర్ రోడ్లోని TGSWRS జూనియర్ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ..ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ఫ్రీ నంబర్కు డయల్ చేయాలన్నారు. విద్యార్థినిలు సెల్ఫోన్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదివి కన్న తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో TGSWRS జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మరియు లెక్చరర్స్, పోలీస్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ముట్టడికి బయలుదేరిన బిజెపి ఎస్టి మోర్చా నేతలు..

- అడ్డుకున్న పోలీసులు... ఎస్టి మోర్చ నేతల అరెస్ట్....
- కాంగ్రెస్ రౌడీయిజం చేస్తే మా తడాఖా చూపెడతాం...
- ఎస్టి మోర్చా నేతలు శ్రీకాంత్ నాయక్ , కట్ట రాజ్ కుమార్



**తొలి అక్షరం/కరీంనగర్, 08జనవరి:** కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముట్టడికి బయలుదేరిన బిజెపి ఎస్టీ మోర్చా నేతలను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. బిజెపి స్టేట్ ఆఫీసు పై కాంగ్రెస్ గుండాలు దాడిని ఖండిస్తూ బీజేపీ ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా కళ్యాణ్ నాయక్ పిలుపుమేరకు కరీంనగర్ ఎస్టి మోర్చ నేతలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ నాయక్, జిల్లా అధ్యక్షులు కట్ట రాజ్ కుమార్ లు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు . కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రౌడీయిజం చేసి ఇలాంటి దాడులు చేస్తామంటే ఊరుకునేది లేదని, మా తడఖా కూడా చూపెడతామని హెచ్చరించారు. బిజెపి కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో మానకొండూరు మండల ఎస్టీ మోర్చ అధ్యక్షులు ఎస్.అనిల్, వెస్ట్ జోన్ అధ్యక్షులు ఇస్లావత్ రవి నాయక్, కె. అవినాష్, శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కార్యాలయంపై దాడి పిరికిపంద చర్య



**తొలి అక్షరం/కరీంనగర్, 08జనవరి:** బీజేపీ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడిని తీవ్రంగా నిరసిస్తూ మాన కొండూరు నియోజక వర్గ పరిధి ఇల్లంతకుంట మండల కేంద్రంలో బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు నాగసముద్రాల సంతోష్ గత ప్రభుత్వ సంస్కృతినే ఇప్పుడు కాంగ్రెస్ అవలంబిస్తోందని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో దాడులు చేయడం పద్ధతి కాదన్నారు, ఇలాగే నియంత పోకడను అనుసరిస్తే దాడికి ప్రతి దాడికి కూడా సిద్ధమని హెచ్చరించారు. బీజేపీ పార్టీ కార్యాలయం పై యూత్ కాంగ్రెస్ దాడిని ఒక పిరికిపందా చర్యగా పేర్కొన్నారు. దాడి సమయంలో కాంగ్రెస్ నాయకులను బీజేపీ కార్యకర్తలు అడ్డుకునే ప్రయత్నం చేయగా విధి గుండాలగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీ కార్యాలయం పైకి రాళ్లు రువ్వి కార్యకర్తను తీవ్రంగా గాయం పరిచారన్నారు. పార్టీ కార్యాలయంపై దాడి చేసి నగరంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రయత్నం చేసిన వారిపై పోలీస్ అధికారులు కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి కవ్వింపు చర్యలకు బిజెపి పార్టీ భయపడదని బీజేపీ తలుచుకుంటే కాంగ్రెస్ నాయకులు రోడ్డు మీద తిరగలేరని హెచ్చరించారు. బీజేపీ కార్యాలయం పై దాడి నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి బాధ్యత వహించి వెంటనే క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మానకొండూర్ నియోజకవర్గ కో కన్వీనర్ బత్తిని స్వామి, మండల ప్రధాన కార్యదర్శి తిప్పరాపు శ్రవణ్,దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్, యువ మోర్చా అధ్యక్షుడు వజ్జపెల్లి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు చిమ్మనగొట్టు శ్రీనివాస్, సీనియర్ నాయకులు మ్యాకాల మల్లేశం, వర్ధన్, డిక్కీ లు పాల్గొన్నారు.

# చిగురుమామిడి కళాకారులకు గ్రామీణ కళాజ్యోతి అవార్డులు



**తొలి అక్షరం/కరీంనగర్, 08జనవరి:** ఫోక్ ఆర్ట్స్ అకాడమీ మరియు తెలంగాణ భాష సంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామీణ కళాజ్యోతి అవార్డుల కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ,మేయర్ వై సునీల్ రావు లా చేతుల మీదుగా చిగురుమామిడి కళాకారుల కమిటీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ కు సహాయ కార్యదర్శి మల్లం బాలయ్యకు గ్రామీణ కళాజ్యోతి జీవన సాఫల్యం అవార్డులు కళాభారతిలో ప్రదానం చేశారు.తెలంగాణ రంగస్థల సాంస్కృతిక కళాకారుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వంగ సుధాకర్, ప్రధాన కార్యదర్శి అలివేలు సమ్మిరెడ్డి, జి కృపాదానం, సల్వాజీ ప్రవీణ్, నల్లగొని రమేష్, చందబోయిన పరుశరాములు ,పెనుకుల తిరుపతి, రాజయ్య, నిలుగొండ కిషన్, శ్రీరామోజు రాములు, గందె కొమురయ్య, శ్రీమూర్తి సమ్మయ్య, మురళి, మల్లయ్య పిట్టల సంపతి దొంగల రాజయ్య కోడూరు తిరుపతి పొలవేణి సంపత్ రామ్చంద్రరెడ్డి శంకర్ తదితరులు పాల్గొన్నారు

# జానపద కళలను ప్రోత్సహించాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





**తొలి అక్షరం/కరీంనగర్, 08జనవరి:** జానపద కళలను ప్రోత్సహించాలని, అందుకు భవిష్యత్తు తరాలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ 41వ వార్షికోత్సవ వేడుకలు కళాభారతిలో బుధవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ యేండ్ల తరబడి కళాకారులుగా ఉన్నవారు తమకున్న అపార అనుభవంతో భవిష్యత్తు తరాలకు కళను నేర్పించాలని అన్నారు. కళా రంగంలో భవిష్యత్తు తరాలను తయారు చేయాలన్నారు. ఇందుకు యువత ముందుకు రావాలని సూచించారు. ప్రజలు కళలను ఆదరించాలని, జానపదాన్ని కాపాడాలని ఆకాంక్షించారు. విద్యార్థులు జానపద కళలను వీక్షించేలా చూడాలని సూచించారు. మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ జానపదం జీవించి ఉండాలంటే కొత్త తరం రావాలని ఆకాంక్షించారు. మిద్దె రాములు వంటి కళాకారులను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ప్రాముఖ్యం ఉన్న కళలను ప్రోత్సహించాలన్నారు. కళాకారులు కళాభిమానంతో తమ సర్వస్వాన్ని ధారపోస్తారని తెలిపారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలను చైతన్యపరిచేది కళాకారులేనని అన్నారు. కళాకారులకు పింఛన్లు ఇందిరమ్మ ఇళ్లలో ప్రాముఖ్యత ఇస్తున్నామని తెలిపారు. అనంతరం జానపద వృత్తిలో రాణించిన వారికి కళాజ్యోతి జీవిత సాఫల్య పురస్కారం, యువ పురస్కారాలు, బాల పురస్కారాలు ప్రదానం చేశారు.పలు ప్రాంతాల నుండి హాజరైన కళాకారులు తమ ప్రదర్శనలతో ఆహూతులను ఆకట్టుకున్నారు. తెలంగాణ నాటక సమాఖ్య అధ్యక్షులు సదానందం, తెలంగాణ జానపద వృత్తి కళాకారుల సమాఖ్య అధ్యక్షులు కృపాదానం, తాడూరి కరుణాకర్, వంగ సురేందర్ పాల్గొన్నారు.

# పాక్స్ పరిధిలో నూతన గోదాములు ప్రారంభోత్సవం

**తొలి అక్షరం/ఇల్లంతకుంట:08జనవరి:** ఇల్లంతకుంట, (మనకోడూరు) ఇల్లం తకుంట మండలం రేపాక మరియు కదికట్కూరు గ్రామంలో సహకార సంఘం ల ప్రారంబానికి ముఖ్య అతిథి గా కోడూరి రవిందర్ రావు, పాక్స్ చెర్మన్ రొండ్ల తిరుపతి రెడ్డి, వైస్ చెర్మన్ గొడుగు తిరుపతి, పాక్స్ కార్యదర్శి చిట్టీ రవీందర్ రెడ్డి ,డైరెక్టర్లు నాయిని నవీన్, గజ్జెల్లా సత్తయ్య, సృజన్ రెడ్డి, నవీన్ రెడ్డి,చెరుకు శ్రీనివాస్ రెడ్డి,లచ్చయ్య,వసంత , పల్లె నర్సింహా రెడ్డి, కొమురయ్య, పారిపెల్లి లక్ష్మి,రైతులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణే యూటీఎఫ్ లక్ష్యం

- టిఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్



**తొలి అక్షరం/కురవి, జనవరి 08:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 2025 క్యాలెండర్ ఉన్నత పాఠశాల కురవి లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎండి వాహిద్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ అధ్యయనం – అధ్యాపనం – సామాజిక స్పృహ లక్ష్యంతో హక్కులు – బాధ్యతలు ఉద్యమ నేత్రాలుగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పనిచేస్తుందని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందాలంటే ప్రభుత్వ బడులను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. గురుకులాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తూ, ఉదయం, సాయంత్రం అల్పా హారం అందిస్తూ సెమి రెసిడెన్షియల్ పద్ధతిలో ప్రభుత్వ బడులను నడపాలని తథానుగుణంగా బడ్జెట్ లో కేటాయింపులు పెంచాలని కోరారు. పెండింగ్ లో ఉన్న డిఏ లను ప్రకటించాలని, ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేయాలనీ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పి మంజుల, ప్రదాన కార్యదర్శి ఎం ప్రవీణ్ కుమార్ మండల కమిటీ సభ్యులు ఎస్ శైలజ, ప్రదీప్, బాలరాజు, రమ్య, లక్ష్మయ్య, శ్రీధర్, మాధవి, యాకమ్మా, రామకృష్ణ, అష్మాత్ పాషా, వరప్రసాద్, రాజు, రవీందర్, లక్ష్మి, అమర్సింగ్, వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- డ్రగ్స్‌ను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి ఉంది
- డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతీ ఒక్కరూ పాటుపడాలి



**తొలి అక్షరం/హనుమకొండ ,జనవరి 8 :** ప్రస్తుతం దేశంలో డ్రగ్స్ ప్రధాన సమస్యగా మారిందని, విద్యార్థులు, యువత ఎక్కువగా మాదక ద్రవ్యాలకు బానిసవుతున్నారని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. బుధవారం ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఒక రోజు డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డితో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. విద్యార్థులు డ్రగ్స్? బారిన పడకుండా ఉండాలంటే చిన్నతనం నుంచే అవగాహన ముఖ్యమని తెలిపారు. ఒకప్పుడు అభివృద్ధి చెందిన నాగరాలకే పరిమితమైన డ్రగ్స్ ఇప్పుడు మారుమూల గ్రామాల వరకు చేరుకోవడం చాలా బాధాకరమని అన్నారు. ప్రస్తుతం ఏ చిన్న సందర్భాన్నైనా సెలెబ్రేట్ చేసుకోవడం అలవాటైందని, మత్తు పనియాలు, మాదక ద్రవ్యాలు ఉంటేనే సెలెబ్రేషన్ అనే విధంగా నేటి యువత ఆలోచిస్తున్నారని, ఇది మంచి పరిణామం కాదని అన్నారు. మత్తు పదార్థాలకు బానిస అయితే మన మనమే నియంత్రణ కోల్పోతామని దానివల్ల అనేక నేరాలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దారితిస్తోందని తెలిపారు. ఒకసారి డ్రగ్స్ కి బానిస అయితే బయట పడటం చాలా కష్టమని, దానివల్ల జీవితమే నాశనం అవుతుందని అన్నారు. ముఖ్యంగా యువత ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకొని, దానికి అనుగుణంగా ఆలోచన చేస్తూ ఆ లక్ష్యాన్ని సాధించుకునే దిశగా కార్యాచరణ రూపొందించు కోవాలని సూచించారు. డ్రగ్స్ అంటే కేవలం గంజాయి, కోకైన్ వంటివి మాత్రమే కాదని ఆల్కహాల్, సిగరెట్ వంటివి కూడా డ్రగ్స్ కిందకే వస్తాయని తెలిపారు. ముందుగా సరదాగా మొదలు పెట్టి తర్వాత వాటికీ బానిసలుగా మారుతున్నారని వెల్లడించారు. ఇలాంటి వాటికీ దూరంగా ఉండాలంటే మన మీద మనకు నియంత్రణ ఉండాలని సూచించారు. యువత ముఖ్యంగా విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారు చెడు మార్గల్లోకి వెళ్లకుండా చూడాల్సిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులే కాకుండా ప్రతీ ఒక్కరి పై ఉందని అన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతీ ఒక్కరూ తమ బాధ్యతగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్, నార్కోటిక్, ఇతర జిల్లా అధికారులు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నాగసాయి చంద్ర హెల్పింగ్ హాండ్స్ న్యూ ఇయర్-2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ ప్రావీణ్య

- శ్రీ నాగ సాయి చంద్ర హెల్పింగ్ హాండ్స్ కోర్ టీంను అభినందించిన కలెక్టర్





**తొలి అక్షరం/హనుమకొండ ,జనవరి 8:** శ్రీ నాగ సాయి చంద్ర హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు నూగూరి చంద్ర మోహన్, కోర్ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 సంవత్సరం క్యాలెండర్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం వారి ఛాంబర్ లో ఆవిష్కరించారు. దివ్యాంగుల కోసమే ప్రత్యేకంగా పని చేస్తున్న శ్రీ నాగ సాయి చంద్ర హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులను కలెక్టర్ అభినందించడంతో పాటు రాబోయే కాలంలో అవసరార్థులకు ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలు చెపట్టాలన్నారు. ముందుగా సంస్థ అధ్యక్షులు నూగూరి చంద్రమోహన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కోర్ కమిటీ సలహాదారులు, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, సభ్యులు తాళ్లపల్లి నరేష్ ముశ్యమ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పాలకుర్తి వాల్మీడి దేవస్థానంలో వాల్మీడి, పాలకుర్తి సోమేశ్వర స్వామి దేవస్థానాల అభివృద్ధి పై రివ్యూ మీటింగ్





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూరు ప్రతినిధి(సాంబ), జనవరి8:** పాలకుర్తి మండలంలోని ప్రముఖ వాల్మీడి దేవస్థానం మరియు పాలకుర్తి సోమేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులపై జనగాం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా తో బుధవారం రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి తో పాటు పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని ఆలయాల పెండింగ్ పనుల పురోగతిని సమీక్షించారు. వాల్మీడి దేవస్థానం మరియు పాలకుర్తి సోమేశ్వర స్వామి ఆలయం వనకొండయగుట్ట ఆలయాల పెండింగ్ అభివృద్ధి పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆలయాల ప్రధాన నిర్మాణ పనులు, సౌకర్యాల కల్పన, మరియు భక్తులకు అందించవలసిన సేవలపై దృష్టి సారించారు. ఆలయ ప్రాంతాల్లో నిలిచిపోయిన పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ మరియు సంబంధిత అధికారులను కోరారు. దేవస్థానాల అభివృద్ధి కోసం ఇప్పటికే కేటాయించిన నిధుల వినియోగం వివరాలను సమీక్షించారు. అభివృద్ధి పనులకు ఇంకా అవసరమైన నిధులపై ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఆలయ ప్రాంగణాల్లో తాగునీరు, పారిశుధ్యం, ప్రామాణిక ఆవరణలు, లైటింగ్ వంటి సౌకర్యాల మెరుగుదలపై చర్చించారు. భక్తులకు ఆధ్యాత్మిక అనుభవాన్ని మరింత మెరుగుపరచడం కోసం సదుపాయాలు కల్పించాలని చెప్పారు. వాల్మీడి మరియు పాలకుర్తి ఆలయాలను మరియు బొమ్మరపోతాన గ్రామాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి, స్థానిక ఆర్థిక వ్యవస్థకు తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఆలయాల చరిత్రను పర్యాటకులకు చాటిచెప్పే విధంగా సమగ్ర ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరాన్ని హైలైట్ చేశారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం కల్పించి, పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతిపాదిత ప్రణాళికలను అమలు చేయడంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఆలయాల అభివృద్ధి పనులను నిర్దిష్టమైన కాలపట్టికలో పూర్తి చేయాలని అధికారులను ఉద్బోధించారు. భక్తుల అభిప్రాయాలను స్వీకరించి, అవసరాలకు అనుగుణంగా మార్పులు చేపట్టాలని సూచించారు. దేవస్థానాల ఆధ్యాత్మిక చరిత్ర రక్షణకు చర్యలు తీసుకోవడం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ రివ్యూ మీటింగ్ ఆలయాల అభివృద్ధికి దోహదం చేయడంలో కీలక మైలురాయిగా నిలిచింది. పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేసి, ఆలయాలను భక్తుల కోసం మెరుగైన ప్రదేశాలుగా మార్చడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మరియు ప్రణాళికల అమలుపై ప్రభుత్వం నుండి మరింత సహకారం తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ నాయకులు, ఆలయ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# రెవెన్యూ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్





**తొలి అక్షరం/మహబూబాబాద్ ,జనవరి 8:** తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ క్యాలెండర్ను మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మరియు అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సంబంధిత సేవలు విషయంలో జిల్లాలో చట్టపరంగా, న్యాయమైన విధంగా ప్రతి ఒక్కరికి తోడ్పాటును అందించి ప్రజా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. జిల్లా రైతన్న విషయంలో ఏజెన్సీ ఉన్న నేపథ్యంలో సానుకూలంగా స్పందించి ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం తగు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రతి ఒక్క రైతుకు న్యాయం చేయాలని, వివిధ మండలాల్లో ఉన్న ప్రధాన సమస్యలపై త్వరితగతిన పరిష్కారాల సాధనకై కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రేస్సా జిల్లా కార్యదర్శి ఎంఎ ఫిరోజ్, భగవాన్ రెడ్డి, నాగరాజు, శారద, కృష్ణవేణి, శ్వేత, విజయ, అన్ని మండలాల తాహాసిల్దారులు, తదితరులు ఉన్నారు.

# మహిళా దొంగల ముఠా అరెస్టు

**8 లక్షల విలువ గల 17 ½ తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం**

**తొలి అక్షరం/హసన్‌పర్తి, జనవరి 8: నేరస్తుల వివరాలు:** A1) కడమంచి లచ్చమ్మ , భర్త పేరు: పెంటయ్య, వయస్సు: 50 సంవత్సరాలు, కులం: బుడిగా జంగాల, వృత్తి: పాత ఇనుప సామాన్లు ఏరుకోవడం, శివ నగర్, వరంగల్ ప్రాంతం A2) తూర్పాటి రాజీ మేరి, భర్త పేరు: రాజ శేఖర్, వయస్సు: 20 సంవత్సరాలు, కులం: బుడిగా జంగాలు, వృత్తి: పాత ఇనుప సామాన్లు ఏరుకోవడం శివ నగర్, వరంగల్ ప్రాంతం A3) పర్వతం కనక లక్ష్మి, భర్త పేరు: వెంకటేష్, వృత్తి: 19 సంవత్సరాలు, కులం: బుడిగా జంగాలు, వృత్తి: పాత ఇనుప సామాన్లు ఏరుకోవడం శివ నగర్, వరంగల్ ప్రాంతానికి చెందినవారు. ఈ విషయంపై హనుమకొండ ఏసిపి కె. దేవేందర్ రెడ్డి కేసు వివరాలు తెలుపుతూ పై నేరస్తులు అత్తా, మరియు ఇద్దరు కోడళ్ళు ఒక్క ముఠా గా ఏర్పడి విజయనగర్ కాలనీ, గోపాల్ పూర్, భీమారం ఏరియాలలో ఇనుప సామాన్లు ఏరుకుంటూ ఇంటికి తాళం వేసిన ఇళ్ళను గుర్తించి తాళాలు పగలగొట్టి బంగారు ఆభరణాలు మరియు నగదు ను దొంగతనాలు చేస్తున్నారు. నేరస్తుల వివరాలు తెలుపుతూ A1) కడమంచి లచ్చమ్మ అనే మహిళ తన ఇద్దరు కోడళ్ళు తో ఇనుప సామాన్లు ఏరుకొని జీవనం సాగిస్తూ వచ్చే డబ్బులు తమ కుటుంబ పోషణకు మరియు జల్సాలకు సరిపోక పోవడంతో సులభంగా డబ్బులు సంపాదించాలనే ఆశతో తన ఇద్దరు కోడల్లు అయిన A2) తూర్పాటి రాజీ మేరి, A3) పర్వతం కనక లక్ష్మి లతో కలసి ప్లాను ప్రకారం ఒక్క ముఠా గా ఏర్పడి ఇంటికి తాళాలు వేసిన ఇళ్ళను గుర్తించి తాళాలు పగులగొట్టి తన ఇద్దరి కోడళ్ళను ఇంట్లోకి పంపించి కడమంచి లచ్చమ్మ కాపలాగా ఉంటూ దొంగతనాలు చేస్తూ దోచుకున్నా సొమ్ముతో జల్సాలు చేస్తూ జీవనం కొనసాగిస్తూ ఉంటారు. తేది: 31-12-2024 వ రోజు విజనగర్ కాలనీ లో సయ్యద్ ఆసిఫ్ అనే వ్యక్తి వారి కుటుంబ సభ్యులతో ఇంటికి తాళం వేసి వేరే ఊరుకు వెళ్ళినప్పుడు పై నేరస్తులు అట్టి ఇంటి తాళం పగులగొట్టి దొంగతనం చేసి 17½ తులాలు ఆభరణాలు దొంగిలించారు. ఇట్టి సంఘటన జరిగిన వెంటనే కేయూసీ ఇన్స్పెక్టర్ ఎస్. రవి కుమార్ మరియు సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి. బాలాజీ వర ప్రసాద్ రెండు బృందాలుగా ఏర్పడి సీసీటీవీ పుటేజిల ద్వారా మరియు లోకల్ ఇంటలిజెన్స్ ద్వారా పై నేరస్తులను గుర్తించి భీమారం జంక్షన్ వద్ద అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 1) బంగారు హారం దీని వజన్ 6½ తులాలు, 2) బంగారు చైను దీని వజన్ 1 తులం, 3) బంగారు నెక్లెస్ వజన్ అందాజ 3½ తులాలు, 4) బంగారు గాజులు దీని వజన్ 5½ తులాలు, 5) మూడు బంగారు రింగ్స్ వజన్ 1 తులం మొత్తం బంగారం 17½ తులాల ఇంటాక్ట్ ప్రాపర్టీ రికవరీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ ఏసిపి మట్లాడుతూ ఎవ్వరైనా ఇళ్ళకు తాళాలు వేసి ఊళ్లకు వెళ్ళేటప్పుడు పక్క ఇళ్ళకు వారికి గాని లోకల్ పోలిసు వారికి తెలుపాలని మరియు ఇళ్ళకు సిసీ కెమెరలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇట్టి కేసు ను తొందరగా చేధించిన కేయూసి ఇన్స్పెక్టర్ ఏస్.రవి కుమార్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి. బాలాజీ వర ప్రసాద్, ఎస్సై లు బి. రవీందర్, పి. శ్రీకాంత్, సల్మాన్ పాషా ఏ ఏ ఓ, కే యూ సి క్రైమ్ సిబ్బంది అయిన జి. నర్సింగ్ రావు, ఎండి. యం ఏ పాషా, పి. రవి ప్రసాద్ రెడ్డి, జితేందర్ మరియు సిసిఎస్ సిబ్బంది అయిన ఏ ఎస్ ఐ శివ కుమార్, హెచ్ సి నసీమ్, అహ్మద్, పి సి లు మధుకర్, చంద్రశేఖర్, రాములు, వెంకన్న లను హనుమకొండ ఏసిపి అభినందించారు.





# డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు



**తొలి అక్షరం/బీర్కూర్, జనవరి8:** కామారెడ్డి జిల్లా బీర్కూర్ గ్రామంలో వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న పలు వాహనాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నంద ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వివిధ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీలు

**తొలి అక్షరం/చిట్యాల, జనవరి 8 :** చిట్యాల మండలం ముచిని పర్తి గ్రామంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు: ఇంగిలి నర్సింగరావుఉపాధ్యక్షులు: ,కంకల రాయకొమురు గోగుల రాంరెడ్డి ప్రధాన కార్యదర్శి: దామెర సాంబయ్య కార్యదర్శి : కొంకుల రవి కోశాధికారి :అబ్బు సాంబ రెడ్డి కార్యవర్గ సభ్యులు:పెరువాల రాజేందర్ కొంగొండ శీను దామెర రాయకమురు అబ్బు తిరుపతి రెడ్డి యూత్ కమిటీ అధ్యక్షులు :అన్నారపు రమణ కుమార్ఉపాధ్యక్షులు :తంగళ్ళపల్లి మస్తాన్ రెడ్డిప్రధాన కార్యదర్శి : కొంగొండ కార్తీక్కార్యదర్శి :కలికోట రాకేష్కోశాధికారి:కందికొండ నాగరాజ్ ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్ యాదవ్ పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి నాయకులు పిట్ట సురేష్ యూత్ మండల అధ్యక్షులు తౌటం నవీన్ మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్ నాయకులు రావుల రమేష్ దామెర రాజు కందికొండ సదయ్య హింగిలి శ్రీనివాస్ పుప్పాల సదయ్య గుండెకారి రాజు కదరి చెరాలు తదితరలు కౌడగని రవీందర్ దామెరా చేంద్ర మొగిలి తిరుపతి బింబిరి రాజేందర్ పాల్గొన్నారు

